# Aerospace university in Garden City

| Pub Date: | 02 Dec 2015 | Publication: | Sakshi | Edition: | Bangalore |
|---|---|---|---|---|---|
| Journalist: | BV | Language: | Telugu | Page No.: | 1 |
| CCM: | 58.45 | MAV: | 35071.02 | Circulation | 24000 |



## ఉద్యాన నగరిలో

# ఏరోస్పేస్ వర్సిటీ

- ప్రణాళిక రూపొందిస్తున్న ప్రభుత్వం
- విమానయాన రంగంలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానం
- పరిశ్రమల స్థాపనకు సింగిల్‌విండో విధానం
- రాష్ట్ర సమాచార శాఖ మంత్రి రోషన్‌బేగ్

సాక్షి, బెంగళూరు:

ఉద్యాన నగరం బెంగళూరులో ఏరోస్పేస్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రచిస్తున్నట్లు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి రోషన్‌బేగ్ వెల్లడించారు. పౌరవిమానయాన రంగానికి ప్రోత్సాహం అందించే దిశగా దేవనహళ్లి వద్ద వెయ్యి ఎకరాల భూమిని స్పెషల్ ఎకనామిక్ జోన్ కోసం కేటాయించినట్లు తెలిపారు. 'ఇండియా ఎంఆర్‌ఓ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ ఎక్స్‌పో' పేరిట నగరంలో ఏర్పాటైన ప్రదర్శనను మంత్రి రోషన్‌బేగ్ మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విమానయాన రంగానికి సంబంధించి కర్ణాటక దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. ఇదే సందర్భంలో విమానయాన రంగానికి సంబంధించి ప్రత్యేక పాలసీ ఉన్న మొదటి రాష్ట్రం కూడా కర్ణాటకనే అని చెప్పారు. ఈ పాలసీ రాష్ట్రంలో విమానయాన రంగానికి చెందిన పరిశ్రమల సంఖ్య పెరిగేందుకు దోహదం




ప్రదర్శనలో ఉంచిన హెలికాప్టర్ నమూనాను వివరిస్తున్న ఏరోనాటికల్ ఇంజనీర్